క్లుప్తంగా

గజపతినగరం ఎస్‌ఐగా లక్ష్మణరావు


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎస్‌ఐ లక్ష్మణరావు

గజపతినగరం: స్థానిక పోలీస్‌స్టేషన్ ఎస్‌ఐగా కె.లక్ష్మణరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన యు.మహేష్‌కు బొండపల్లి బదిలీ అయ్యింది. బొండపల్లిలో పనిచేసిన లక్ష్మణ రావు బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం


ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులకు నగదు అందజేస్తున్న దాత వెంకట సూరిబాబు

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం సమీపంలో చేపడుతున్న అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మండలంలోని రేగిడిపేటకు చెందిన యలకల వెంకటసూరిబాబు, దేవి దంపతులు రూ.51,003 ఆర్థిక సహాయం చేశారు.నగదును ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులకు రేగిడిపేటలోని తమ నివాసం వద్ద దాతలు బుధవారం అందజేశారు. ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్. వి.జి. శ్రీనివాసరావు, దిలీప్‌కుమార్ ధనూకా, గుడ్ల శ్రీను, ఒమ్మి రమేష్, ఉమామహేశ్వరరావు, పీతల మురళి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన


పతకాలు సాధించిన వారిని అభినందిస్తున్న కోచ్, తదితరులు

చీపురుపల్లి: పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చీపురుపల్లి-గరివిడి పట్టణాల మధ్య ఉన్న రాయల్ జిమ్‌లో శిక్షణ పొందుతున్న పట్టణానికి చెందిన పలువురు పతకాలు సాధించారు. విశాఖపట్టణంలో ఈనెల18న విశాఖ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన సాకేటి రేణుక 84 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించింది. అలాగే బెంచ్ ప్రెస్ విభాగం 255 కేజీల కేటగిరీలో కూడా ప్రథమస్థానం దక్కించుకుంది. పవర్ లిఫ్టింగ్‌లో పురుషుల 93 కేజీల విభాగంలో పట్టణా నికి చెందిన కె.శ్రీఖర్ రజత పతకం సాధించాడు. వీరిని బుధవారం జిమ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోచ్ దుర్గాప్రసాద్, జిమ్‌లో శిక్షణ పొందుతున్న యువకులు అభినందించారు.

మద్యం బాటిళ్ల ధ్వంసం


మద్యం బాటిళ్లను ధ్వంసం చేస్తున్న పోలీస్‌లు

శృంగవరపుకోట: అక్రమ రవాణా, విక్రయాల కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన మద్యం బాటిళ్లను బుధవారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలోఎస్ఈబీ అసిస్టెంట్ సూపరింటెండెంట్ డి.వి.జి.రాజు నేతృత్వంలో బుధవారం ధ్వంసం చేశారు. 43 కేసుల్లో సీజ్ చేసిన 633 మద్యం బాటిళ్లను ధ్వంసం చేశామని ఎస్.కోట సీఐ వి.ఎస్.మూర్తి తెలిపారు. స్థానిక ఎస్ఐ గంగరాజు, హెచ్‌సీ రామకృష్ణ, వీఆర్‌ఓ కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఓపై చర్యలకు డిమాండ్

బొండపల్లి: సక్రమంగా విధులు నిర్వర్తించకుండా బొండపల్లి వీఆర్‌ఓ డి.రవి అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారని జైభీమ్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బగ్గా ఎర్రయ్య ఆరోపించారు. వీఆర్‌ఓ సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ పి.హరికి బుధవారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా కలెక్టర్‌తో పాటు ముఖ్యమంత్రి,రెవెన్యూ మంత్రి, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శికి కూడా ఫిర్యాదు ప్రతులను పంపించామని తెలిపారు. భూసర్వే జరిగిన గిట్టుపల్లి, ఐ.వి.అగ్రహారం, కె.జి.అగ్రహారం గ్రామాల్లో జీరాయితీ భూములను సాగుచేస్తున్న రైతులకు తెలి యకుండా వేరొక రైతుల పేరున బదలాయింపు చేసి లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఆయనపై తక్షణమే విచారణ చేపట్టాలని కోరారు.

వేపాడ ఎంపీడీఓగా కూర్మనాథ్ పట్నాయక్

వేపాడ: మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.ఎస్.ఎస్.కూర్మనాథ్ పట్నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఈయన్ని ఇక్కడి నుంచి అనకాపల్లి జిల్లాలోని కె.కోటపాడు మండలానికి బదిలీ చేశారు. మళ్లీ ఆయన మండలానికి బదిలీపై వచ్చారు. ఎన్నికల సమయంలో శ్రీకాకుళం జిల్లా నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చిన నిశ్చల తిరిగి అదే జిల్లాకు బదిలీ అయ్యారు.

చురుగ్గా రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు

- గతేడాది అమృత్ భారత్ పథకానికి ఎంపికైన చీపురుపల్లి రైల్వేస్టేషన్
- ప్రయాణికులకు అందుబాటులోకి రానున్న మరిన్ని సౌకర్యాలు


ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు

చీపురుపల్లి: పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. గతేడాది కేంద్ర ప్రభుత్వం అమృ త్ భారత్ పథకం పేరుతో దేశవ్యాప్తంగా రైల్వేస్టేషన్‌లు ఆధునికీకరణ చేపట్టేందుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అప్పటిలో ఈ పథకానికి చీపురుపల్లి రైల్వేస్టేషన్‌ను ఎంపిక చేసి, నిధులు మంజూరు చేశారు. గతంలోనే ప్రారంభమైన పనులు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయి. ఈపనులు పూర్తయితే రైల్వేస్టేషన్ రూపురేఖలు మారనున్నాయని, ప్రయాణి కులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని రైల్వే అధికారులు చెబుతున్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గ ట్టు ప్రస్తుతం రైల్వేస్టేషన్‌లో పూర్తిస్థాయిలో సదుపాయాలు లేవు. తాజాగా అమృత్ భారత్ పథకంలో జరుగుతున్న పను లతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. రైళ్ల కోసం ఎదురు చూసే ప్రయాణికుల కోసం స్టేషన్‌లో ప్లాట్‌ఫాంలపై అద నంగా షెల్టర్లు నిర్మిస్తున్నారు. అలాగే అదనంగా ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న స్టేష న్ ముఖద్వారం స్థానంలో ఆధునిక ప్లాన్‌తో ముఖద్వారం స్టేషన్ రెండోవైపు టికెట్ బుకింగ్ కార్యాలయం, ప్రయాణికులు వేచి ఉండే గదులు నిర్మించనున్నారు.


ప్రయాణికుల కోసం నిర్మిస్తున్న అదనపు షెల్టర్లు


స్టేషన్ ముఖద్వారం నిర్మాణం కోసం ప్రారంభించిన పనులు

ట్రస్టులు, ఆశ్రమాల్లో నిబంధనలు పాటించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ నోడల్ అధికారి విజయకుమారి

చీపురుపల్లి: అనాథ పిల్లలు, పేద పిల్లలకు ఆశ్రయమిస్తున్న చారిటబుల్ ట్రస్టులు, ఆశ్రమాల్లో నిబంధనలు పాటించాలని ఐసీడీఎస్ నోడల్ అధికారి విజయకుమారి చెప్పారు. స్థానిక రామాంజనేయ కాలనీలోని హోమ్ ఫర్ బాయ్స్, గరల్స్ సంస్థలో బుధవారం ఆమె తనిఖీలు చేశారు. ఇక్కడ ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఎలాంటి సౌకర్యాలు ఉన్నాయి, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారో లేదో పరిశీలించారు. అనంతరం నిర్వాహకులతో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు రోజూ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలన్నా రు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించాలన్నారు. వంటగదిని పరిశుభ్రంగా ఉంచుతూ వండిన పదార్థాలపై మూతలు పెట్టాలన్నారు. ఆమె వెంట స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు ఇన్‌చార్జి పీఓ జె.పైడిమంగమ్మ తదితరులు ఉన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ


విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్‌ఎం రెహనా బేగం,ఉపాధ్యాయులు

చీపురుపల్లి: స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు జిల్లా స్థాయి క్విజ్ పోటీ ల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా స్థాయి క్విజ్ పోటీలను మంగళవారం నిర్వహించింది. ఈపోటీల్లో స్థానిక బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు జమ్ము హరిణి, కంది లిఖితా స్వరాజ్య ద్వితీయ స్థానంలో నిలిచారు. వీరిని పాఠశాల హెచ్‌ఎం రెహనా బేగం, సైన్స్ ఉపాధ్యాయులు రమాదేవి,అనూరాధ, హిందీ ఉపాధ్యాయులు సంగంరెడ్డి నారాయణరావు బుధవారం అభినందించారు.

దివ్యాంగులకు కృత్రిమ అవయవాల పంపిణీ


దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు తొడుగుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస: మంగళపాలెం గ్రామ సమీపంలోని గురుదేవ చారిటబుల్ ట్రస్టులో చేతన్, ఉప్పలపాటి ఫౌండేషన్‌ల సహకారంతో 50 మంది దివ్యాంగులకు బుధవారం కృత్రిమ అవయవాలు, 70 మందికి ఉపకరణాలు పంపిణీ చేశారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి మాట్లాడుతూ దివ్యాంగుల సేవ పరమాత్మ సేవగా భావించి ఎంతో మంది దివ్యాంగులకు గురుదేవ చారిటబుల్ ట్రస్టు కొత్తజీవితం అందిస్తోందన్నారు. ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు తన జీవితాన్ని దివ్యాంగుల సేవకే అంకితం చేయడం ఆదర్శనీయమన్నారు. చేతన్,ఉప్పలపాటి ఫౌండేషన్‌ల ప్రతినిధులు వి.రవికుమార్, యు.రాజు, గురుదేవ ట్రస్టు వైస్ చైర్మన్ ఫణీంద్ర పాల్గొన్నారు.

రైతును శాస్త్రవేత్త చేయడమే లక్ష్యం


రైతులకు జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న ఏఓ కిరణ్‌కుమార్

జామి: రైతును శాస్త్రవేత్తగా చేయడమే పొలంబడి ప్రధాన లక్ష్యమని ఏఓ కిరణ్‌కుమార్ అన్నారు. శిరికిపాలెం గ్రామంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. 30 మంది రైతులను ఎంపికచేసి వారికి ఆరోగ్యకర పంటలు పండించడం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడం, మిత్రపురుగుల సంరక్షణ, తెగుళ్ల నివారణ ద్రవజీవామృతం, నీమాస్త్రం తయారీపై అవగాహన కల్పించారు.ఏఓ మాట్లాడుతూ 14వారాల పాటు గ్రామంలో పొలంబడి కార్యక్రమం కొనసాగుతుందన్నారు. రైతులు గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలకు వెళ్లి సెప్టెంబర్ 25వ తేదీలోగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం రేపు

జామి: మండలంలోని తాండ్రంగి 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధి గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరా యం కలగనుందని విద్యుత్‌శాఖ ఏఈ దేముడుబాబు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లు మరమ్మ తులు చేపట్టనున్న నేపథ్యంలో తాండ్రంగి, తానవరం, విజినిగిరి, కొట్టాం, అప్పన్నపాలెం, జాగరం, లక్ష్మీపురం, పావా డ, ఆలుగుబిల్లి,వి.బి.పేట గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు

గజపతినగరం రూరల్: ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండలంలో ఇప్పటివరకు 50 శాతం మాత్రమే వరినాట్లు పూర్తయ్యాయని, సమయం దాటిపోతున్నందున ప్రత్యామ్నాయ పంటలసాగుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏఓ ధనలక్ష్మిని ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు. శాఖల వారీగా ప్రగతి, సమస్యలపై చర్చించారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పలు సమస్యలను సభదృష్టికి తీసుకువచ్చారు. జెడ్పీటీసీ గార తవుడు, తహసీల్దార్ ఎం.రత్నకుమార్, ఎంపీడీఓ ఎం.కిశోర్‌కుమార్, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నైట్ డ్యూటీలను రద్దు చేయాలి


ఎమ్మెల్యే లలితకుమారికి వినతిపత్రం అందజేస్తున్న వీఆర్‌ఏలు

లక్కవరపుకోట: గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్‌ఏ)కు రాత్రి పూట డ్యూటీలు వేస్తూ కూటమి ప్రభుత్వం జీఓ ఇచ్చిందని,ఇది రూల్స్‌కు విరుద్ధమని, తక్షణమే నైట్ డ్యూటీలను రద్దు చేయాలని వీఆర్‌ఏలు కోరారు. ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారికి ఎస్.కోట నియోజకవర్గం పరిధిలోని ఐదు మండలాల వీఆర్‌ఏలు ఎల్.కోటలో బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాళీగా ఉన్న అటెండర్, వాచ్‌మన్, రికార్డు సహాయకులు తదితర పోస్టులను వీఆర్‌ఏలతో భర్తీ చేయాలని కోరారు.


భారత్‌బంద్ ప్రశాంతం



చీపురుపల్లి: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో చీపురుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత నాయకులు



చీపురుపల్లిరూరల్(గరివిడి): అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నినాదాలు చేస్తున్న మాలమహానాడు నాయకులు

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా బుధవారం చేపట్టిన భారత్‌బంద్ ప్రశాంతంగా ముగిసింది. జాతీయ మాలమహానాడు పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు, మాల మహానాడు నాయకులు కలిసి పలు ప్రాంతాల్లో నిరసన తెలిపి బంద్ పాటించారు. ఎస్సీ వర్గీకరణతో దళితుల మధ్య చిచ్చు పెట్టవద్దని, సుప్రీం తీర్పును పునః సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. చీపురుపల్లిలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ప్రతినిధులు దుకాణాలు, విద్యా సంస్థలను మూసివేయించారు. మూడురోడ్ల జంక్షన్ వద్ద చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాల దళిత నాయకులు మానవహారంగా ఏర్పడి వర్గీకరణ వద్దు- ఐక్యతే ముద్దు అని నినాదాలు చేశారు. గరివిడి తహసీల్దార్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి మాలమహానాడు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధాన రహదారి లో నిరసన తెలిపారు. ఎస్.కోట మండలంలోని ధర్మవరంలో దళిత నాయకులు బంద్‌కు మద్దతు పలికారు. గ్రామంలో దుకాణాలను మూసివేయించారు. గుర్లలో అంబేడ్కర్ ఇండి యన్ మిషన్ ఆధ్వర్యంలో బంద్ పాటించారు. దుకాణాలు మూసి వేయించి, స్థానిక రహదారిపై రాస్తారోకో చేశారు. ఏపీ దళిత రైతు కూలీ సంఘం, మాల మహానాడు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో వేపాడలో రాస్తా రోకో నిర్వహించారు

– చీపురుపల్లి/చీపురుపల్లిరూరల్(గరివిడి)/ శృంగవరపుకోట/గుర్ల/వేపాడ


గుర్ల: గుర్లలో రాస్తారోకో చేస్తున్న అంబేడ్కర్ ఇండియన్ మిషన్ సభ్యులు


శృంగవరపుకోట: ధర్మవరంలో దుకాణాలు మూయిస్తున్న దళిత నేతలు


వేపాడ: వేపాడలో రాస్తారోకో నిర్వహిస్తున్న దళితనేతలు

జగన్‌ను కలిసిన జిల్లా నేతలు


మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ బొత్స, కడుబండి, మజ్జిశ్రీనివాసరావు, తదితరులు

శృంగవరపుకోట: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని ఆయన నివాసగృహంలో విజయనగరం జిల్లా నేతలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలోని పరిస్థితులను వివరించారు. జగన్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్స సత్యనారాయణ, జెడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

ఆధునిక పద్ధతులతో పెట్టుబడి ఆదా


గజపతినగరం రూరల్: కొనిశ గ్రామంలో రైతులకు డ్రోన్‌తో పురుగుమందుల పిచికారీపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు


దత్తిరాజేరు: దాసరిపేటలో నిర్వహించిన పొలంబడిలో మాట్లాడుతున్న ఏఓ అనురాధ

గజపతినగరం రూరల్: వ్యవసాయ సాగులో ఆధునిక పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గుతాయని, దిగుబ డులు పెరుగుతాయని జిల్లా వ్యవసాయశాఖ జేడీఏ వి.టి.రామారావు అన్నారు. వరిలో పోషకాలు, ఎరువుల యాజమాన్యం, డ్రోన్‌తో పురుగు మందుల పిచికారీపై కొనిశ గ్రామంలో రైతులకు బుధ వారం అవగాహన కల్పించారు.పంటకు రసాయన ఎరు వుల వినియోగం తగ్గించి సహజ పోషకాలను ఏవిధంగా అందించాలి, డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారీ చేసే విధానాన్ని వివరించారు. గజపతినగరం ఏడీఏ కె.మహారాజన్, వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీనివాసరావు, లక్ష్మణరావు, ఏఓ ధనలక్ష్మి,జిల్లా వన రుల కేంద్రం ఏఓ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొలం బడి

దత్తిరాజేరు: మండలంలోని దాసరిపేట గ్రామంలో ఏఓ అనురాధ ఆధ్వర్యంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించా రు. వరి, ఇతర పంటల్లో ఎరువుల యాజమాన్యం, కలుపుతీయడం, నీటితడులు అందించడం వంటి అంశాలపై రైతులకు ఏఓ అవగాహన కల్పించారు. పంటల సాగులో వ్యవసాయశాఖ అధికారు లు, సిబ్బంది ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. వీఏఏ గణపతి పాల్గొన్నారు.

అవగాహనతోనే హెచ్‌ఐవీ నియంత్రణ


చీపురుపల్లిరూరల్(గరివిడి): అవంతి కళాశాలలో అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి రాజ్యలక్ష్మి


శృంగవరపుకోట: వీరనారాయణం హైస్కూల్‌లో అవగాహన కల్పిస్తున్న చైల్డ్ ఫండ్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): అవగాహనతోనే హెచ్‌ఐవీ నియంత్రణ సాధ్యమని గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) వైద్యాధికారి రాజ్యలక్ష్మి అన్నారు. చైల్డ్‌ఫండ్ ఇండియా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గరివిడిలోని అవంతి సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపై వివక్ష చూపొద్దన్నారు. వ్యాధిగ్రస్తులు మందులు వాడుతూ మంచి పౌష్టికాహారం తీసుకుంటే జీవిత కాలం పెరుగుతుందన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి ప్రజల్లో భయాందోళనలు పోగొట్టాలని చెప్పారు. పీహెచ్‌సీ సీహెచ్ఓ ఎన్.సత్యంనాయుడు, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ, ఏఓ జి.అనిల్‌కుమార్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన అవసరం

శృంగవరపుకోట: ఎయిడ్స్‌పై ఖచ్చితమైన అవగాహన ఉండాలని, ఎయిడ్స్‌వ్యాధి గ్రస్తులను అంటరానివారిగా చూడటం మంచిది కాదని చైల్డ్‌ఫండ్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రతినిధులు అన్నారు వీరనారాయణం గ్రామ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఐవీపై బుధవారం అవగాహన కల్పించారు. హెచ్‌ఐవీ సోకు విధానాలు, నివారణా మార్గాలను చైల్డ్ ఫండ్ ప్రతినిధులు వివరించారు. హెచ్‌ఎం సూరిదేముడు, ఉపాధ్యాయులు ఐ.అశోక్‌రాజు, లింక్ వర్కర్ ఈశ్వరరావు, ఎంఎల్‌హెచ్‌పీ హేమలత, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

ఉద్యోగులపై భారం మోపొద్దు

- నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరైన పీఏసీఎస్ ఉద్యోగులు

బొండపల్లి: ఉద్యోగులపై పెనుభారం మోపుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఉద్యోగులు వ్యతిరేకించారు. నల్లబ్యాడ్జీలు ధరించి బుధవారం విధులకు హాజరయ్యారు. ప్రభుత్వంపై తమ నిరసన తెలి పారు. దశలవారీగా పీఏసీఎస్‌లను కంప్యూటరీకరణ చేయాలని కోరారు. ఒకేసారి అన్ని పీఏసీఎస్‌లను కంప్యూటరీకరణ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులు ఒత్తిడికి గురవుతున్నారన్నారు. పీఏసీఎస్‌లో ప్రతి లావాదేవీని ఫ్యాక్స్‌లో జిల్లా కేంద్రానికి పంపించాలనే నిర్ణయం సరికాదన్నారు.

పశుపోషణలో జాగ్రత్తలు తప్పనిసరి


మెరకముడిదాం: సోమలింగాపురంలో పశువులకు టీకాలు వేస్తున్న వైద్యాధికారి హైమావతి


దత్తిరాజేరు: గొభ్యాంలో పశువులకు వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మెరకముడిదాం: పశుపోషణలో పాడిరైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని మెరకముడిదాం, గర్భాం పశువైద్యకేంద్రాల వైద్యాధికారి సీహెచ్. హైమా వతి సూచించారు.జాతీయపశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండలంలోని సోమలింగాపురం, గొల్లలమర్రివలస, గోపన్న వలస, మెరకము డిదాం , ఎం.పాలెం గ్రామాల్లో 1,123 పశువులకు బుధవారం గాలికుంటువ్యాధి నివారణ టీకాలు వేశారు. పాడి రైతులు ఈవ్యాధిపై అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు.పశువులకు డెక్కల మధ్యలో నాలికమీద పుండ్లు అవ్వడం, అధిక జ్వరం, చొంగ కార్చడం వంటి లక్షణాలు కనిపిస్తే గాలికుంటు వ్యాధి సోకినట్లు నిర్ధారించవచ్చన్నారు. ఈ వ్యాధి సోకిన పాడి పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందని చెప్పారు. విలేజ్ వెటర్నరీ అసిస్టెంట్లు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జగ్గాపురంలో..

గంట్యాడ: మండలంలోని జగ్గాపురంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. పశువులకు పశుసంవర్ధకశాఖ సిబ్బంది గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈశిబిరాన్ని పశుసంవర్ధక శాఖ ఏడీ రెడ్డి కృష్ణ పరిశీలించారు.

అప్రమత్తంగా ఉండాలి

దత్తిరాజేరు: పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పెదమానాపురం పశు వైద్యా ధికారి దినేష్ అన్నారు. గొభ్యాం,మజ్జిపేట గ్రామాల్లో బుధవారం పశువైద్య శిబిరాలు నిర్వహించారు. పశువులకు వివిధ వైద్య పరీక్షలు చేయడంతో పాటు గాలికుంటు వ్యాధి నివారణ టీకారుల వేశారు.